

1984 రక్షాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన రచన

# ఆఖరి ఉత్తరం

పాలంకి రమ్య

"ఏ్రారు విన్న సాయంత్రం ఆఫీసు నుంచి.. ఆరింటికి బయల్దేరారుకదా, ఇంటి కెన్నింటికి వచ్చారు?'' ఇన్స్పెక్టర్ అడిగాడు.

''ఎనిమిదింటికి" ప్రకాష్ మొహం బాగా పీక్కుపోయి వుంది.



"అంతసేపు ఏం చేశారు?"

"సరోజ వాచీకి గొలుసు కొందామని కొట్లు తిరగాల్సి వచ్చింది" ప్రకాష్ గొంతులో బాధ వినిపించింది.

"కొన్నారా?"

"దొరకలేదు."

"వాచీకి గొలుసులు చాలాచోట్ల దొరకుతాయి- మీకు దొరక్కపోవడమేమిటి?"

"మేం ఒక మోడలే చూశాం. అదే కొనుక్కోవాలని సరోజ అనుకునేది.అందుకోసమని" ప్రకాష్ గొంతు పెగలనట్లు మరి మాట్లాడలేదు

"మీ భార్య సరోజగారితో మీకు ఏవన్నా గొడవలున్నాయా?"



"లేవు."

"మీకు పెళ్ళయి ఎన్ని రోజులయింది."

"ఆరు నెల్లవుతుంది"

"పెళ్ళిలో మీరు కట్నం తీసుకున్నారా."

"లేదు."

"మీరడగలేదా? అడిగినా వాళ్ళివ్వ లేదా."

"నేనడగలేదు."

"మీరు కాకపోయినా మీ వాళ్ళెవరన్నా అడిగుండచ్చుగా."

"వాళ్ళే కట్నం కాదుగాని స్కూటరు ఇస్తామన్నారు."

"ఇచ్చారా?"

"లేదు."

"దాని గురించి మీరు సరోజగారిని అడిగేవారా?"

"లేదు"

"మరి మీ పక్కింటి సుశీలగారు, ఎదురింటి రామ్మూర్తిగారు మీరు సరోజగారిని స్కూటరు గురించి అడిగేవారనిచెప్పారే?"

"నవ్వులాటకి అనేవాడిని- మీ నాన్నే స్కూటరిస్తే నాకీ నడక తప్పేదిగదా అని అంతే."

"ఆ మాట అనలేదన్నారుగదా."

"అంటే సీరియస్గా ఎప్పుడూ అనలేదు- అంతా సరదాకే"

"వారం రోజుల క్రితం సరోజగారు ఊరికెళ్ళారుగదా?"

"అవును— నిన్నే వచ్చింది"

"ఎప్పుడు వెళ్ళారు"

"శనివారం వెళ్ళింది"

"పదిరోజులుండేందుకు వెళ్ళారటగదా?"

"అవును."

"మీరు వుత్తరం రాశారటగదా?"

"అవును"

"ఏంరాసారు?"

"చెప్పాలా?"

"మీకభ్యంతర మేంటి?"

"భార్యా భర్తల మధ్య విషయాలు—"

"మీకిష్టం లేకపోతే చెప్పక్కర్లేదు. కానీ ఒక్క విషయం- మీ భార్య సరోజగారు అనుమానాస్పదమైన పరిస్థితులలో ఒళ్ళు కాలి చనిపోయారు. కేసు మూడొంతులు మీ మీదకే వస్తుంది. ఆవిడ ప్రమాదవశాత్తు చనిపోయారా; లేక మీరు కాల్చి చంపేశారా అన్నది నిర్ణయించడానికి మీ సహకారం కావాలి. అది మీకూ్కడా లాభం."

"నా సరోజ పోయిన బాధలో వున్న నన్ను మీ మాటలతో ఇంకా బాధ పెడుతున్నారు. నేను సరోజను చంపడమేమిటి? షీ ఈజ్ నాట్ జస్ట్ మై వైఫ్- షీ ఈజ్ మై లైఫ్."

"ఉత్తరంలో మీరేమి వ్రాసారు?"

"ఒక్కడినే ఉండటం కష్టంగా ఉన్నది. వెంటనే వచ్చేయమని సోమవారమే ఈ ఉత్తరం రాసి వేశాను."

"ఆ ఉత్తరం చదువుకుని సరోజ ముభావంగా వుండటానికి కారణం ఏమిటి?"

"సరోజ ముభావంగా వుందా"

"అలాగని వాళ్ళ అమ్మ, నాన్న చెప్తున్నారు"

"ఏమో, నాకు తెలియదు."

"ఆ వుత్తరంలో మీరు మీ భార్యని స్కూటర్కి డబ్బు తీసుకురాకపోతే రావద్దని రాశారా?"

"లేదు"

"మళ్ళీ అడుగుతున్నాను రాశారా?"

"ఆ వుత్తరం మీరు చూడచ్చుగదా?"

"ఆ వుత్తరం కనిపించడము లేదు"

"సరోజ సూట్కేస్—"

"అంతా వెతికాం, కనిపించడం లేదు. అక్కడ వాళ్ళింట్లో కూడా లేదు."

ప్రకాష్ కుడి చేతి చూపుడు వేలితో ఎడంకంటిని తుడిచేలోగా కుడి కంటి నుండి కన్నీటి చుక్క జారింది. తల వంచుకుని కళ్ళు తుడుచుకొని మళ్ళీ ఇనస్పెక్టరువైపు చూశాడు

"సరోజగారు మీకు వుత్తరం రాశారుట గదా?"

"అవునట"

"ఆవిడ చెప్పారా?"

"నిన్న అంది. నాకింత వరకూ అందలేదు."

"మంగళవారం రాసిన వుత్తరం ఇంకా అందలేదా?"

"అందలేదు"

"ఆవిడ నిన్న వస్తున్నట్లు మీకు తెలుసా?"

"తెలియదు. ఆ వుత్తరంలో అదే విష

యం రాసిందట."

"మీరు స్టేషనుకు వెళ్ళలేదు కదా?"

"అసలు వస్తున్నట్టు నాకు తెలీదుకదా?"

"మీకు తెలిసే కోపం వచ్చి వెళ్ళలేదేమో"

"కోపం ఎందుకు?"

"స్కూటరు డబ్బు తేడంలేదని!"

"స్కూటరు డబ్బులు తేడంలేదని నాకు ఎలా తెలుసు?"

"తెలిస్తే వెళ్ళి ఉండేవారు కాదన్న మాట"

"అసలు తెలియనప్పుడు ఆ ప్రసక్తి లేదు"

"ఆ పుత్తరం వచ్చిందని. దాన్ని మీరు నాశనం చేశారని మా అనుమానం"

"ఆ. నేను రాసిన పుత్తరం కూడా నేనే తగలెట్టాను" ప్రకాష్ కంఠంలో కోపం. విసుగు వినిపించాయి.

"ప్రకాష్‌గారు, కోపం తెచ్చుకుని ప్రయోజనం లేదు"

"కోపం అంటారేంటి ఇన్‌స్పెక్టరుగారు, నా ప్రాణంలో ప్రాణమయిన సరోజని నేను చంపుతానా?"

"మీరు నిన్న రాత్రి ఆఫీసు నుండి బయల్దేరి రెండు గంటలకి కానీ ఇంటికి రాలేదు కదా?"

"అవును"

"మామూలుగా మీరెన్నింటికి ఇంటికి వస్తారు?"

"ఐదున్నరకల్లా వచ్చేస్తాను."

"సరోజగారికి మీరు ఆలస్యంగా రావడం అలవాటా?"

"అప్పుడప్పుడు ఆఫీసు పనివల్ల ఆలస్యం అవుతుంది. మొదటి రోజుల్లో కొంచెం కంగారు పడేది. తర్వాత అలవాటు అయిపోయింది."

"ఆఫీసు పనివల్లే. మరెందుకయినా మీరు రావడం లేటయిందా?"

"లేదు."

"ఆవిడ లేకుండా మీరెప్పుడయినా షాపింగ్‌కి వెళ్ళడం జరిగిందా."

"లేదు"

"మరి నిన్న ఎందుకు వెళ్ళినట్లు. అదీ ఆవిడ నిన్నపొద్దున్నే ఊరినుంచివచ్చాక."

"తనసలు మామూలుగా పది రోజులుండాల్సింది. నేను రమ్మని రాయగానే పుట్టింటినుండి నాకోసం అంత హడావిడిగా వచ్చేసిన సరోజకి నాప్రేమని ఏదోవిధంగా చూపించాలనిపించింది. ఆఫీసులో ఆలోచించి చాలా రోజులుగా తను ముచ్చట పడుతున్న గొలుసు కొందామనుకుని వెళ్ళాను. అందుకనే పట్టుదలగా నాలుగు

## స్వీకరించు!

స్వీకరించు!
నీ పాదాల మ్రోల ప్రేమ సమర్పించు
ఈ గీతాల సర్వస్వాన్ని
జ్వలితాత్మ ప్రచండ తాపంతో
నా వీణాతంత్రులు మీటిన స్వరాలివి
అహ!
ఈ నాద ధ్వని
నీ ఎదలో మారుమ్రోగితే
నీ సుదాత్త హృది పరాశక్తితో స్పందించి
నీ జీవనాడి పరవళ్ళు తొక్కి పరుగులిడితే
నా వీనుల సోకు. దూరాన్ని జయించి
నీ విజయ గమన విశృద్ధి రవళుల
అపుడు
ద్విగుణీకృత నైపుణితో
నే పోరుతా. సమరం సాగిస్తా
నా గానం స్వేచ్ఛా వాయువులో విహరిస్తుంది
నా గీతాలాపన ఆకాశ తరంగమవుతుంది
నా వీణ వ్యాకుల చిత్తంతో విలపిస్తుంది.

రచన:
కార్ల్ మార్క్స్
తెలుగుసేత:
డాక్టర్ పువ్వల లక్ష్మణరావు

కొట్లు తిరిగేసరికి లేటయింది."

"మీరు తిరిగిన కొట్ల పేరేంటి? అక్కడికెళితే మిమ్మల్ని వాళ్ళు గుర్తు పట్టగలరా?" "మీరడిగిన రెండో ప్రశ్నకి నేనేం సమాధానం చెప్పగలను? అదేకాక కొట్టుకి చాలా మంది వచ్చిపోతుంటారు. నేనేం గొప్ప కస్టమర్‌నని వాళ్ళకి గుర్తుండేందుకు."

"ఐసీ. మార్కెట్‌కి. ఇంటి సామాన్లు కొనడానికి తప్ప మీరు సరోజగారిని ఎక్కడకూ తీసుకెళ్ళేవారు కాదుటగా?"

"తన కిష్టం లేదు"

"ఆవిడ కిష్టం లేదా? లేక మీకే ఇష్టం లేదా"

"నాకూ ఇష్టం లేదు"

"మీకూ ఇష్టం లేదా? మీకే ఇష్టం లేదా?"

"నాకర్థం కాలేదు"

"అంటే మీకు మాత్రం ఇష్టంలేక ఆవిడని తీసుకెళ్ళేవారు కాదు. అని."

"సరోజకి ఎక్కువసేపు ఇంట్లో ఉండడమే ఇష్టం సినిమాలు. పార్కులు తనకంటరెస్టు లేదు."

"మీరు లేని సమయాల్లో కూనిరాగాలు పాడుకునే సరోజగారు మీరింట్లో ఉంటే ఏమీ మాట్లాడకుండా ఉండేవారటగదా?"

"నేను ఇంట్లో లేనప్పుడు సరోజ కూని రాగాలు తీసేదో. సానిరాగాలు పోయేదో నాకెలా తెలుస్తుంది." ప్రకాష్ విసుగ్గా అన్నాడు.

"మీ భార్య మీద మీకేమన్నా అనుమానమా?"

"నో—ఎందుకని"

"సానిరాగాలు అంటేను"

"ఏదో అన్నాను"

"మీరింట్లో ఉన్నప్పుడు చాలా మౌనంగా ఉండేవారటకదా?"

"చదరంగం ఆడుకుంటే ఊరంతా వినిపిస్తుందా? తను నెమ్మదిగా నాకు మాత్రం వినిపించేందుకు గాలిబ్ గీతాలకి దాశరథి అనువాదం చదువుతుంటే ఎవరికి తెలుస్తుంది? ఇద్దరం పడుకుని ఘంటసాల పాటలు టేప్‌లో వింటూంటే మాకే వినిపిస్తుంది."

"నిజంగా మీరివన్నీ చేసేవారా?"

ప్రకాష్ మౌనంగా తల ఎత్తి కుర్చీ మీదకి వాల్చాడు. కళ్ళు గట్టిగా మూసుకుంటూ.

"సరోజగారు మీరు ప్రేమతో. అనుబంధంతో ఉండేవారా?"

"అవును"

"ఎక్కువ ముభావంగా. ఏదో ఆలోచిస్తూ ఉండేవారట గదా? సరోజగారు"

"సరోజలోనూ. నాలోను కూడా కొంచెం భావుకత పాలెక్కువ. మేం నలుగురితో ఎక్కువ కలువలేం. తనని చూసి తక్కినవాళ్లు అలా అనుకున్నారేమోమరి."

"మీరు నిన్న సాయంత్రం గొలుసుకోసం ఏఏ కొట్లు తిరిగారు?"

"అబిడ్స్ నుండి సుల్తాను బజార్ దాకా కనిపించిన ప్రతి కొట్టులోనూ అడిగాను"

"ఆ తర్వాత"

"కోఠీలో బస్సెక్కి ఇంటికి వచ్చాను"

"ఎన్నో నెంబరు బస్సు"

"మూడో నెంబరు"

"మామూలుగా మీరింటికి ఎలాగ వస్తారు"

"బషీర్‌బాగ్ నుండి నూటముప్పై ఆరు"

"మీరు నిన్న కూడా అలాగే ఇంటికి వచ్చారు"

"ఎచ్చిన వాడిని నేను-నేను చెప్తున్నా కోఠీ నుండి వచ్చానని"

"బస్సు టిక్కెట్ ఉందా?"

"లేదు"

"ఏం చేశారు?"

"పారేసాను. ఇటు సరోజ ప్రాణాలు తీసుకుంటుందనిగానీ. అది నా ప్రాణాల మీదకి వస్తుందనిగానీ తెలిస్తే నేను దాన్ని భద్రంగా దాచుంచేవాడినే" ప్రకాష్ బాధ.

రాయప్రోలువారి అంతిమ యాత్రను వంశీ ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాద్) వారు డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానంతో వీడియో చిత్రంగా రూపొందించి శ్రీ త్యాగరాయ గానసభలో ఇటీవల ప్రదర్శించారు. శ్రీ రాయప్రోలు చివరి రచన 'అమలిన శృంగారం' ప్రచురించి. శ్రీ రాయప్రోలు పేరిట కేంద్ర విశ్వవిద్యాలయంలో బంగారు పతకం బహుమతి ఏర్పాటు చేసే పనిని 'వంశీ' నిర్వహించగలదని ప్రకటించారు.

# సమాచారమ్

## '84 భాగ్య అవార్డు

1984వ సంవత్సరానికి కవితా సంకలనానికి "భాగ్య అవార్డు" ఇవ్వదలచి రచయితల నుంచి కవితా సంకలనాలను 10-8-84లోగా పంపవలసిందిగా సంస్థ కోరింది. అలాగే భాగ్య అవార్డు ఫౌండర్ అయిన శ్రీమతి భాగ్య రామస్వామి వర్ధమాన రచయితల నుంచి "వరకట్న నిర్మూలన" అనే అంశంపై కీర్తిశేషులు రాయప్రోలు సుబ్బారావుగారి సంస్మరణార్థం 'భాగ్య అవార్డు'లు ఇవ్వదలచారు. దీనికై కవితలను 10-8-84లోగా కుమారి శివపురము శైలజ. ఛాయ. డోర్ నంబర్ : 16.4-139. శివనగర్. వరంగల్—2 చిరునామాకు పంపించవలసి వుంటుంది.

## నాట్యసుధ కార్యక్రమాలు

'నాట్య సుధ' నెలవారి కార్యక్రమంగా ఇటీవల రెండు కార్యక్రమాలను నిర్వహించింది.

మొదటిరోజు శ్రీమతి ఆర్. విజయలక్ష్మి బృందం 'వీణా నవకం' కార్యక్రమం హోటల్ అప్సర (కినెమర) ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరిగింది. 'నాట్యసుధ' ప్రధాన కార్యదర్శి శ్రీమతి జయప్రద స్వాగతం పలికారు. ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా శ్రీ గణపతిరాజు. అచ్యుతరామరాజు పాల్గొన్నారు.

రెండవ రోజు కార్యక్రమంగా శ్రీ సత్య కూచిపూడి జానపద నృత్య అకాడమీవారి నృత్యప్రదర్శన ఆంధ్ర యూనివర్సిటీ అసెంబ్లీ హాలులో జరిగింది.

శ్రీమతి జె. సుధారాణి (పుడా సెక్రటరీ) అధ్యక్షత వహించారు. పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి అరుణా బహుగుణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

శ్రీ సి హెచ్. కృష్ణప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

విసుగు కలిపి అన్నాడు.

"మీ భార్యగారు ప్రాణాలు తీసుకున్నారా ?"

"ఏమో"

"మరి మీరే అన్నారు కదా?"

"అది భాషా దోషమంతే"

"ఆవిడది ఆత్మహత్యా?"

"సరోజకి ఆత్మహత్య చేసుకోవలసిన అవసరం ఏమిటి ?"

"మీకు హత్యచేసే అవసరం ఏంటి ?"

"హత్యా?"

"మీరే సరోజని కాల్చిచంపేసుంటారు. మామూలుగానే ఇంటికి వచ్చుంటారు. వంటింట్లో వంట చేసుకుంటున్న సరోజగారిని బలవంతంగా కాల్చేసి వుంటారు."

"నో"

"అరచి అబద్ధాలు నిజాలు చెయ్యలేరు సార్."

చాలాసార్లు అడిగేవారని మీరు ఒప్పుకున్నారు."

"అవును."

"మీరిద్దరూ ఎక్కువగా తిరిగేవారు కాదన్నది నిజమేనా?"

"అవును."

"సరోజగారిని ఆరునెల్ల తరువాత ఊరికి పంపించిన వెంటనే ఉత్తరం రాసారు. అవునా?"

"అవును"


"ఆ ఉత్తరం ఏది"

"నాకెలా తెలుసు"

"దాన్ని మీరే ఎలానో దాచేసారు. అలాగే సరోజగారు రాసిన ఉత్తరాన్ని కూడా."

"నో"

"మీరువిన్నసాయంత్రం మామూలుగానే ఆఫీసు వదిలేసారు. అవునా?"




"సరోజ శవానికి నిప్పు పెట్టడానికి కూడా చేతులురాలేదు నాకు. అలాంటిది బతికున్న సరోజని మంటల్లో మండించి నేను చంపానా?"

"అలాగే అనిపిస్తోంది ప్రస్తుతం."

"అసలు చంపడానికి కారణం కూడా లేదే?"

"ఇంతమంది మొగుళ్ళు భార్యలని ఎందుకు చంపుతున్నారు?"

"వాళ్ళ కేవో కట్నం గొడవలుండి."

"అలాంటిదే మీకూ వుండుంటుంది."

"మా పెళ్ళిలో కట్నం ప్రసక్తే లేదుగా"

"స్కూటర్ రాలేదుకదా."

"అసలది పెద్ద గొడవగా నేననుకోలేదు. కావాలని పోరుపెట్టలేదు."

"మీరు సరోజగారిని స్కూటరు గురించి

"అవును"

"ఇంటికి వెంటనే వచ్చేశారు"

"లేదు. అబిడ్స్‌లో ఉన్నాను"

"మీరు చెప్పినంతగా మీరు మీ భార్యని ప్రేమిస్తున్నట్టయితే, సరోజగారు వచ్చిన రోజు సాయంత్రమే మీరటు వెళ్ళిపోయుండరు"

"తన కోసమే నేను వెళ్ళింది."

"ఆవిడకంత నచ్చిన మోడల్ కొనడానికి ఆవిడని కూడా తీసుకెళ్ళందే వెళ్ళేవారు కాదు"

"ఏమో"

"ఏమో కాదు, అవును"

"మీరు మీ కాకిబట్టల బుర్రతో లేనిదేదో ఆలోచిస్తున్నారు"

"మై డియర్ ప్రకాష్- నేనింకా మీతో

(4వ పేజీ తరువాయి)

కొన్ని పత్రికలు రకరకాల వ్యాఖ్యలు చేశాయి ఇందుకు సాక్ష్యంగా కొన్ని సభలలో ఆయన ప్రవర్తన తీరును కూడా పేర్కొంటూ వచ్చాయి.

కాగా. పంజాబ్ సమస్య విషయంలో హోమ్ మంత్రి అయినప్పటికీ. సేఠీని ప్రధాని ఇటీవల ఎన్నడు సంప్రదించడం గాని.అక్కడ సైనిక చర్యలకు ముందు అకాలీలతో రహస్యంగా జరిగిన చర్చలలో ఆయన పాల్గొనడం గాని జరుగలేదు.

ఆ సమస్యపై ప్రధాని ప్రధాన సలహాదారుగా వ్యవహరించింది శ్రీ పి. వి. యే. ఆ సమయంలో రక్షణమంత్రి శ్రీ వెంకట్రామన్ కూడా విదేశ పర్యటనలో వున్నందున. విదేశాంగమంత్రిగావున్న పి. వి. "రక్షణ మంత్రి"గా కూడా ఆమెకు సలహాలిచ్చి. ఆమె ప్రశంసలను పొందినట్టు ప్రతీతి.

అందువల్లనే. శ్రీ పి. విని హోమ్ మంత్రిగా నియమించాలన్న వుద్దేశం ప్రధానికి కలిగి వుండవచ్చు. హోమ్ మంత్రి అంటే సాధారణంగా ప్రధాని తరువాత రెండవ స్థానం. అందులోను లోక్‌సభ ఎన్నికల ముందు ఈ మార్పు జరిగినదంటే. ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యకలాపాలలో కూడా శ్రీ పి. వి. ప్రముఖపాత్ర వహిస్తారని చెప్పవచ్చు. అంతే కాదు — ఈ సారికి ఉపరాష్ట్రపతి పదవికి కూడా ఆయన అభ్యర్థి కాబోరని తేలిపోయింది.

ఆంధ్రులలో విదేశాంగ మంత్రి పదవిని అధిష్ఠించిన వారిలో శ్రీ పి వి. మొదటివారు. అయితే. హోమ్ మంత్రి పదవిని (క్యాబినెట్ హోదాలో) అధిష్ఠించినవారిలో ఆయన రెండవవారు. లోగడ ఎమర్జెన్సీ సమయంలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆ పదవిలో వున్నారు.

కాగా. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి విద్యారంగం నుంచి రాజకీయరంగంలోకి ప్రవేశించినప్పుడు "అది విద్యారంగానికి నష్టం. రాజకీయ రంగానికి లాభ"మని అన్నారు.

పి. వి. హోమ్ మంత్రి కావడం విదేశాంగ శాఖకు నష్టం. హోమ్ శాఖకు లాభమని చెప్పవచ్చు.

కాగా. పి.వి. సేఠీ హోమ్ మంత్రినుంచి ప్లానింగ్ మంత్రి కావడం హోమ్ శాఖకు లాభం. ప్లానింగ్ శాఖకు నష్టమని చెప్పవచ్చు!

చాలా నెమ్మదిగా మాట్లాడుతున్నాను- ఈ కాకీ బట్టల మనుషులకి మామూలు మనుషుల్లా కాక కొంతబాధ్యత ఉంది కాబట్టి. మీ అత్తా మామలు ఏమనుకొంటున్నారో తెలుసా- మిమ్మల్ని రాక్షసుడనుకుంటున్నారు."

"నిజంగా?"

"అంతే కాదు, మహిళామండలివాళ్ళు కొంతమంది వచ్చారు. వాళ్ళు చెప్పేది వింటారా?"

"వద్దు"

"పేపర్లవాళ్ళు కూడా ఉన్నారు బయట. నేనే మీరు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఇంతసేపు మాట్లాడాను. వాళ్ళయితే దుమ్మెత్తి పోసేవారు. మీరు చెప్పేదంతా విన్నవారెవరైనా మీరే మీ భార్యని చంపారనుకుంటారు.

"మీ దగ్గర సరోజగారి చేతి వ్రాత ఏదన్నా నమూనా వుందా?"

పాల లెక్కలు. చాకలి పద్దులు రాసుకునే పుస్తకం ఇచ్చాడు ప్రకాష్. పరీక్షగా చూసి ఆ పుస్తకాన్నీ. ఉత్తరాన్నీ ఇస్తూ అన్నాడు ఇన్‌స్పెక్టరు.


"మీ మీద కేసు పెట్టడం లేదు. ఈ ఉత్తరం జాగ్రత్తగా ఉంచండి"

ప్రకాష్ తొందరగా ఉత్తరం చదువసాగాడు.

29-2-84

నాలుగు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్నా నా దగ్గరే ఉన్న మీకు-

నా మొదటి ప్రేమలేఖ రాద్దామని కూర్చున్నా. ఓ చేతిలో పెన్ను. మరో చేతిలో మీ ఉత్తరం. అబ్బ




"ఓ మై గాడ్! ఇప్పుడు మీరు నా మీద కేసు పెడ్తారు. అసలే మగవాళ్ళు కట్నాల కోసంఆడవాళ్ళని చంపేస్తున్నారన్న గొడవ ఎక్కువగా ఉండటము వలన. ఈ మహిళా మండలి వాళ్ళు పెద్ద గొడవచేస్తారు. పేపర్ల వాళ్ళు ఇదే అదనుగా ఎక్కువ పబ్లిసిటీ ఇస్తారు. నా ఉద్యోగం పోవచ్చు. నన్ను నమ్మని మా అత్తగారూ, మామగారూ నన్ను అసహ్యించుకుంటారు."

"అవును అదే అవుతుంది."

"కాని నేనీ హత్య చెయ్యలేదు. ప్రమాదవశాత్తూ. సరోజ చనిపోయింది."

ఇన్‌స్పెక్టరు నవ్వి. లేచి నడవసాగాడు. గుమ్మం వైపు. ఇప్పుడే వచ్చిందని ఓ ఉత్తరం ఇన్‌స్పెక్టరు చేతిలో పెట్టాడో పోలీసు.

ఉత్తరాన్ని చింపి చదివాడు ఇన్‌స్పెక్టరు పోస్టల్ ముద్రని పరీక్షగా చూశాడు.

ఎంత అందంగా రాశారు? నేను లేకుండా మీకు అక్కడ ఎలాఉందో. మీరు లేకుండా ఇక్కడున్న నాకూ అలాగే ఉంది. అయితే మీలా నేను నా ఫీలింగ్స్ రాయలేకపోతున్నా అందుకనే మీ ఉత్తరాన్నే నేను మీకు రాసినట్లుగా మీకే పంపేస్తున్నా. ఎందుకంటే అందులో మీరు నామీద చూపించిన ప్రేమ మీమీద నాకుంది కనుక.

మరో విషయం: మీరు వచ్చెయ్యమన్నారని చెప్పి నేను గురువారం బయల్దేరి వచ్చేస్తున్నా. స్టేషనుకు వస్తారు కదూ? లేకపోయినా శ్రీవారనే అయస్కాంతం వైపు ఈ కాంతం వచ్చేయలేదూ?

మీ ఒడిలో ఉండిపోడానికి వస్తున్న.

మీ.

?